1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 318 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 318 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 14 November 2025 PAGES : 8 PRICE : 3/-

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

## ఒకేరోజు 5 కంపెనీలకు లోకేశ్ భూమిపూజ



### ఉత్సాహంగా పాల్గొన్న పారిశ్రామికవేత్తలు, ప్రజలు
### సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన తదితర కంపెనీలకు లోకేశ్ భూమిపూజ
### వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి భూమిపూజ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 13)

విశాఖపట్నంలో సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఒకరోజు ముందే ఐటి పండుగ వచ్చింది. సమ్మిట్‌లో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన మంత్రి నారా లోకేశ్ గురువారం ఒకేరోజు 5 కంపెనీలకు భూమిపూజ చేశారు. పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.3,800 కోట్లతో ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 30 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కంపెనీల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి లోకేశ్‌కు నగర ప్రజలు నీరాజనాలు పట్టారు. భారత్‌లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి విశాఖ గూగుల్ ఏఐ హబ్ ప్రకటన తర్వాత నగరానికి ఐటి కంపెనీలు క్యూ కట్టాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోగా, తాజాగా సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కె.రహేజా, కపిల్ గ్రూప్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సెయిల్స్ సాఫ్ట్‌వేర్‌కు శంకుస్థాపన :** విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.2లో సెయిల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ అడ్వాన్స్ సాఫ్ట్‌వేర్ ఇన్నొవేషన్ అండ్ ఏఐ ఎక్సలెన్స్ సెంటర్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రితోపాటు ఈ కార్యక్రమానికి హాజరైన సంస్థ ఎండీ %ఇ% సీఈవో కిరణ్ మాట్లాడుతూ... విశాఖలో రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై దృష్టి సారించనున్నట్లు ఆయన చెప్పారు.

**ఐస్పేస్ సాఫ్ట్‌వేర్‌కు భూమిపూజ :** విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.2లో ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ యూనిట్‌కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు హాజరైన సంస్థ సీఈఓ రమేష్ మాట్లాడుతూ... విశాఖలో తమ సంస్థ మూడు దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మెయింటెనెన్స్ సర్వీసెస్, ఐటీ సొల్యూషన్స్, ఐటిఓ సేవల డెలివరీ కార్యకలాపాలను తాము విశాఖ యూనిట్ ద్వారా చేపడతామని తెలిపారు.

**ఫీనోమ్ డెవలప్ మెంట్ సెంటర్‌కు భూమిపూజ :** విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.2లో ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. లోకేశ్‌తోపాటు కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ కో-ఫౌండర్ హరి బైరెడ్డి మాట్లాడుతూ... విశాఖ యూనిట్‌పై రెండు దశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, -మిగతా 2లో

# భూటాన్ ఆర్థిక ఉద్దీపనకు భారత్ హామీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,నవంబర్ 13)

భూటాన్ ఆర్థిక ఉద్దీపన కార్యక్రమంతో పాటు ఆ దేశ 13వ పంచవర్ష ప్రణాళికకూ సాయం అందిస్తామని భారత ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. భూటాన్‌లో తన రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బుధవారం ఆ దేశ మాజీ రాజు జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. భారత్-భూటాన్ మైత్రీబంధానికి సింగ్యే వాంగ్‌చుక్ విశేష కృషి చేశారంటూ ప్రధాని మోదీ ప్రశంసించారు. భేటీలో ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ఇంధనం, వాణిజ్యం, సాంకేతికత, అనుసంధానత అంశాలు చర్చకు వచ్చాయి. 1,020 మెగావాట్ల సామర్థ్యంతో చేపట్టిన పునత్సంగచ్చు-2 జలవిద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రధాని మోదీ ఈ పర్యటనలో భాగంగా శంకుస్థాపన చేశారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలనీ ఇరుదేశాల నేతలు నిర్ణయించారు. ప్రపంచ శాంతి ప్రార్థన ఉత్సవంలో భాగంగా నిర్వహిస్తోన్న 'కాలచక్ర దీక్ష'లోనూ భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గయాల్ వాంగ్‌చుక్, ఇతర నేతలతో కలిసి మోదీ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం, ఆరోగ్యం, ఆర్థికం, విద్య, పర్యాటకం తదితర రంగాలపై ప్రత్యేక దృష్టితో భూటాన్ చేపట్టిన 'గెలెఫూ మైండ్‌ఫుల్ సిటీ ప్రాజెక్టు' పురోగతిని మోదీ కొనియాడుతూ సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టారు. భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళిక (2024-2029)కు రూ.10వేల కోట్లు సమకూర్చుతామని భారత దేశం ఇప్పటికే హామీ ఇచ్చింది. హిమాలయ దేశం సుస్థిరాభివృద్ధి సాధించేలా పూర్తి సహకారం అందిస్తామని కూడా స్పష్టం చేసినట్లు భారత -మిగతా 2లో

# రూ.82వేల కోట్ల పెట్టుబడి.. ఏపీ ప్రభుత్వంతో రెన్యూ పవర్ సంస్థ ఎంవోయూ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 13)

విశాఖ భాగస్వామ్య సదస్సు కంటే ముందుగానే ఏపీ ప్రభుత్వం వివిధ కంపెనీలతో ఎంవోయూలు చేసుకుంటోంది. గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయని మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఇందులో భాగంగా.. ఇంధనరంగంలో రెన్యూ పవర్ సంస్థ రూ.82వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూలు కుదుర్చుకుంది. ఈడీబీతో రూ.60 వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయూలను రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులు కుదుర్చుకున్నారు. ఇవి కాకుండా...గతంలోనే రూ. 22 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ సంస్థ ముందుకొచ్చింది. పునరుత్పాదక శక్తి, సోలార్ తయారీ, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ హైడ్రో, గ్రీన్ అమ్మోనియా రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నట్లు రెన్యూ పవర్ సంస్థ తెలిపింది. ఒప్పందంలో భాగంగా 6 %స్త్రఇ ఆజ% ఇంగోట్-వేఫర్ ప్లాంట్, 2 %స్త్రఇ% పంప్డ్ హైడ్రో ప్రాజెక్ట్, 300 %చఊఆజు% గ్రీన్ అమ్మోనియా సౌకర్యం, విండ్, సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ వంటి వాటిల్లో 5 %స్త్రఇ% హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది. -మిగతా 2లో

# విశాఖ సదస్సుకు 3,500 మందితో భారీ భద్రత.. వైసీపీ విష ప్రచారాన్ని సహించం

### విశాఖ పెట్టుబడుల సదస్సుకు కట్టుదిట్టమైన భద్రత
### సదస్సుపై సోషల్ మీడియాలో దుష్ప్రచారాన్ని ఉపేక్షించబోమన్న అనిత
### రాజకీయ ఉగ్రవాదం పైనా ప్రభుత్వం సీరియస్‌గా ఉందని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 13)

విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దాదాపు 3,500 మంది పోలీసులతో పటిష్టమైన



భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. భద్రత విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడబోదని తేల్చిచెప్పారు. సదస్సుకు హాజరయ్యే ప్రతి వీఐపీ విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుంచి తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేంత వరకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే బాధ్యతను పోలీసు శాఖ తీసుకుందని అనిత వివరించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తి -మిగతా 2లో

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ

### పరిశ్రమల స్థాపనకు ముఖ్యమంత్రి సమక్షంలో తైవాన్ ప్రతినిధి బృందంతో ఎంవోయూలు
### పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ కంపెనీల ఆసక్తి
### రాష్ట్ర ప్రభుత్వ సహకారం బాగుందని కొనియాడిన తైవాన్ ప్రతినిధి బృందం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 13)

తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి




చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రి తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్‌లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం -మిగతా 2లో

# అన్ని వర్గాలకు అందుబాటులోకి పర్యాటకం: మంత్రి దుర్గేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 13)

విశాఖలో ఈ నెల 14, 15న జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుతో పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులు రానున్నట్లు ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. విశాఖపట్నం, -మిగతా 2లో

# స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 13)

ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధుల విడుదలపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు, కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీల పండుగ!

2,500 మంది ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. తాము అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్ మెంట్, ఏఐ రీసెర్చి, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై దృష్టిసారిస్తామని తెలిపారు.

**రహేజా మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు శంకుస్థాపన**

విశాఖ మధురవాడ ఐటి హిల్ నెం.3లో రహేజా సంస్థ ఐటి స్పేస్/కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ స్పేస్‌కు మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. మంత్రి వెంట కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ప్రెసిడెంట్ రవి సి.రహేజా మాట్లాడుతూ... విశాఖలో రూ.2,172 కోట్ల పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లు, జీసీసీ కంపెనీలకు అవసరమైన ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ లగ్జరీ ఫ్లాట్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

**వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు భూమిపూజ**

విశాఖ యండాడలో కపిల్ గ్రూప్ అనుబంధ సంస్థ బివిఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ఆధ్వర్యాన వరల్డ్ ట్రేడ్ సెంటర్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. మంత్రి లోకేశ్ వెంట కార్యక్రమంలో పాల్గొన్న కపిల్ గ్రూప్ చైర్మన్ వామనరావు మాట్లాడుతూ... విశాఖలో రెండు విడతలుగా రూ.1250 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా, 15 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఐటీ/ఐటీఈఎస్ ఆఫీసు స్పేస్, కమర్షియల్ స్పేస్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ తోపాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవ్యాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## విశాఖ సదస్సుకు 3,500 మందితో భారీ భద్రత.. వైసీపీ విష ప్రచారాన్ని సహించం

అప్రమత్తత ప్రకటించామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.తీవ్రవాదంతో పాటు "రాజకీయ ఉగ్రవాదం" పైనా తమ ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. విశాఖ సదస్సుపై జగన్ బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని ఉపేక్షించేది లేదని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే ఇలాంటి చర్యలను కఠినంగా అణచివేస్తామన్నారు.గతంలో వలసలకు కేంద్రంగా ఉన్న ఉత్తరాంధ్ర, ఇప్పుడు పెట్టుబడులతో వలస వచ్చేవారికి గమ్యస్థానంగా మారుతోందని మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలు ఇప్పుడు తిరిగి వస్తున్నాయంటే దానికి "బ్రాండ్ సీబీఎన్", మంత్రి నారా లోకేశ్ కృషి, ఉప ముఖ్యమంత్రి

**మొదటి పేజీ తరువాయి**

పవన్ కల్యాణ్ పట్టుదలే కారణమని ఆమె కొనియాడారు. వారి సమష్టి కృషితోనే రాష్ట్రానికి మళ్లీ మంచిరోజులు వచ్చాయని తెలిపారు.

## అన్ని వర్గాలకు అందుబాటులోకి పర్యాటకం: మంత్రి దుర్గేశ్

అమరావతి, తిరుపతికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక రంగంలో 98 ఒప్పందాలు చేసుకుంటున్నామన్నారు. అన్ని వర్గాల వారికి పర్యాటకం అందుబాటులో ఉంటుందని చెప్పారు. అన్ని పర్యాటక విభాగాలను సద్వినియోగం చేసుకుంటున్నట్లు తెలిపారు. సముద్రతీరంలో వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు, పర్యాటక రంగంలో మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులతోపాటు 2, 3 స్టార్ హోటళ్లు తెస్తున్నామన్నారు. ఎకో టూరిజంలో సమూల మార్పులు చేయబోతున్నట్లు చెప్పారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో తైవాన్ బృందం భేటీ

ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో – తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది.పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్‌కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇ-జౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్డ్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థ్యంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటిరియల్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది.వీటికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు– ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు.

ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. తైవాన్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తయారు చేసేందుకు సిద్ధమని సీఎం వెల్లడించారు. తైవాన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను కూడా ఏపీలో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఏపీలో పరిశ్రమలు, పెట్టుబడులకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వ సహకారం బాగుందని తైవాన్ బృందం కొనియాడింది.

**ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ**

ఆంధ్రప్రదేశ్?లో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని %ప్రు% భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు.కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రి–ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీ–ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రీయల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు–ఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

## భూటాన్ ఆర్థిక ఉద్దీపనకు భారత్ హామీ

విదేశీ వ్యవహారాల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాయితీతో రూ.4వేల కోట్ల రుణాన్ని అందించడంపై భూటాన్ నేతలు భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. థింపూ నుంచి ఢిల్లీకి తిరుగు ప్రయాణమైన ప్రధాని మోదీకి వీడ్కోలు పలికేందుకు భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గయాల్ వాంగ్‌చుక్ స్వయంగా విమానాశ్రయానికి రావడం విశేషం.

## రూ.82వేల కోట్ల పెట్టుబడి.. ఏపీ ప్రభుత్వంతో రెన్యూ పవర్ సంస్థ ఎంవోయూ

తాజా ఎంఓయూల ద్వారా 10 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే దేశంలోని అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక శక్తి ప్రాజెక్టును అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రెన్యూ పవర్ అంగీకారం తెలిపింది.




# ఆదర్శ గ్రామాలు ఏర్పాటు చేయాలి


## డిఆర్‌డిఏ, వెలుగు పీడీ టి నారాయణ

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 13)**

ప్రకాశం జిల్లాలో 11 మండలాలను మోడల్ మండలాలుగా ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని, ఆ మండలాల్లోని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని డిఆర్‌డిఏ, వెలుగు పీడీ టి నారాయణ తెలిపారు. పొదిలి పట్టణంలోని డిఆర్‌డిఏ, వెలుగు కార్యాలయం నందు గత మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణా తరగతుల ముగింపు రోజు గురువారం డిఆర్‌డిఏ, వెలుగు పీడీ టి నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 11 మండలాలను మోడల్ మండలాలుగా తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఏపిఎం, సీసీ, ఎల్‌సి, అకౌంటెంట్లు, ఈసీ సభ్యులకు మూడు రోజుల శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరంతా ఇక్కడ శిక్షణ తీసుకొని వారి మండలాలు, గ్రామాలలో ఆదర్శ గ్రామాలు ఏర్పాటు చేయాలన్నారు. దానికి కావాల్సిన శిక్షణ, నిధులు గురించి చర్చించాలని తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే ఆదర్శ గ్రామాలకు ఉండవలసిన విజన్ అక్కడ రావాల్సిన మార్పు గురించి ఈ శిక్షణలో తెలియజేశారన్నారు. దీని కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రకాశం జిల్లాలో మోడల్ గా 11 మండలాలు తీసుకొని యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్‌డిఏ, వెలుగు అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మీరెడ్డి పాల్గొని గ్రామ సంఘ సభ్యులకు విజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పొదిలి, దొనకొండ, కురిచేడు, మద్దిపాడు, చీమకుర్తి, వెలిగండ్ల, పొన్నలూరు, కొండేపి, సింగరాయకొండ, రాచర్ల , తర్లపాడు మండలాల ఏపిఎంలు, ఎల్‌సిలు, సీసీలు, అకౌంటెంట్లు, ట్రైనర్స్ నాగులప్పలపాడు ఏపీఎం నరేంద్ర, అర్ధవీడు ఏపిఎం రమేష్, పొదిలి ఏపిఎం గోపాలకృష్ణ, పొదిలి సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిసా, సెక్రెటరీ సులోచన, కోశాధికారి అరుణ, పొదిలి మండల సమాఖ్య ఈసీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.




# బి దానం కు ఘనంగా నివాళులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)**

సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ తండ్రి, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్వర్గీయ బి దానం 4వ వర్ధంతి కార్యక్రమం ఖమ్మం దగ్గర వారి స్వగ్రామం అయిన పెద్దనల్లకాలవ గ్రామంలో గురువారం నిర్వహించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ తమ్ముడు బి అనిల్ కుమార్‌తో కలిసి టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్) నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మందపల్లి శ్రీనివాసరావు, గట్టినేని అయ్యన్న, గడ్డం రవి, బొమ్మల చిరంజీవి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నియోజకవర్గాల అభివృద్ధికి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు



## జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 13)

జిల్లాలోని నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణ లో బాపట్ల నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసన సభ్యులువేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గాల అభివృద్ధి కోసం నియోజకవర్గ కేంద్రాలలో శాసన సభ్యులకు కార్యాల యాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలలయాల్లో ఎమ్మెల్యేలు, అధికారులతో సమావేశాలు నిర్వ హించుకోవచ్చునని ఆయన అన్నారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రజలను కలుసుకొని మాట్లాడు కోవడానికి వారి సమస్యలు పరిష్కరించడానికి మంచి వేదికను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మంచి వాతావరణంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాల యానికి వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం మోడల్ కార్యాలయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లను సమీక్షించు కోవడానికి నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాన్ని (తరువాయి 4లో...)

# రైతుల ఫిర్యాదు అందిన వెంటనే సమస్య పరిష్కరించిన మంత్రి గొట్టిపాటి





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 13)

బల్లికురవ మండలంలోని ముక్తేశ్వరం మేజర్ కాలువలో చిల్ల చెట్లు దట్టంగా అల్లుకోవడంతో పంటలకు సకాలంలో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని రైతులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ఫోటోలు పంపి, ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. రైతుల సమస్యను తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించి, సంబంధిత అధికారులను సంప్రదించారు.

# స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 13)

పోలీస్ స్టేషన్ స్థితిగతులు సిబ్బంది పనితీరు క్షేత్రస్థాయిలో పరిశీలించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పొదిలి, కొనకనమిట్ల పోలీస్ స్టేషన్‌లతో పాటు పొదిలి సర్కిల్ కార్యాలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని, గదులు, రిసెప్షన్ కౌంటర్, మహిళా సహాయక కేంద్రాన్ని పరిశీలించారు. ఫిర్యాదుల పై సరైన రీతిలో క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు, పిటిషన్ విచారణలు, కేసుల పరిష్కారంపై సమీక్షించారు. స్టేషన్ లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. మరింత సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. కేసుల పరిశోధనలో సిబ్బందిని కూడా భాగస్వాములను చేసి వారిలో నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. పాత నేరస్థులు, సస్పెక్ట్‌లతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం, డబ్బు ఎలా సంపాదిస్తున్నారో అడిగి తెలుసుకోవాలన్నారు. నేరాల్లో పాల్గొంటున్నారా లేదా అనే సమాచారాన్ని వారితో మాట్లాడి తెలుసుకోవాలని ఆదేశించారు. వారి కార్యకలాపాల పై నిఘా ఉంచాలన్నారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సిడి ఫైల్ లో ఉంచి దర్యాప్తు ప్రక్రియ సజావుగా జరిగేలా, దర్యాప్తు నైపుణ్యం పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్క ఫైల్‌ను సీసీటీఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి రోజు తాము ఇచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి తెలియచేయాలని ఆదేశించారు. ఆదేశాలకు అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వర్తించేలా చూడాలని ఆదేశించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యం పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు గ్రామా, వార్డులకు వెళ్లి రోజులో సగ భాగం ప్రజలతో ముఖాముఖి మాట్లాడి (తరువాయి 4లో...)



# వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 13)

వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించటం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ముఖ్యంగా బహిరంగ మల విసర్జన ఎంతమాత్రమూ సరికాదని ఆయన చెప్పారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి కనిగిరి మండలం బడుగులేరు గ్రామంలో గురువారం పర్యటించారు. ఈ గ్రామంలో ఇటీవల 9 మందికి కామెర్లు రావడంతో తాగునీరు, ఇతర పారిశుద్ధ్య నిర్వహణ పనులను వారు పరిశీలించారు. కామెర్ల నేపథ్యంలో గ్రామంలోని బోరు ద్వారా మంచినీటి సరఫరాను నిలిపివేసినట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలకు వివరించారు. అప్పటినుంచి ఆర్.వో. ప్లాంట్ ద్వారా మంచినీటిని సరఫరా చేయిస్తున్నట్లు చెప్పారు. మంచినీటికి వినియోగించిన బోరును కలెక్టర్ , ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించి పలు గృహాలను సందర్శించి స్థానికులతో వారు మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉన్నప్పటికీ మహిళలు మాత్రమే వినియోగిస్తున్నారని, పురుషులు ఎక్కువగా బహిరంగ మలవిసర్జన చేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలుసుకున్నారు. ఈ పరిస్థితి సరికాదని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగించాలని వారు స్పష్టం చేశారు. పరిసరాల అపరిశుభ్రత, బహిరంగ మల విసర్జన ద్వారా భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ చెప్పారు. తమకు గ్రామంలో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మించాలని, ఇళ్ల స్థలాలు కావాలని ప్రజలు కోరగా... త్వరలోనే ఆ మేరకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

వంట మనిషిని తీసేయండి....

గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించారు. అంగనవాడి రికార్డులను పరిశీలించి, చిన్నారుల ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. వారికి అందిస్తున్న ఆహారము, వయసుకు తగినట్లుగా బరువు, ఎత్తును స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సిబ్బందికి స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి వారు మధ్యాహ్న భోజనము తిన్నారు. అన్నం సరిగా ఉడకపోవడాన్ని వారు గమనించగా, విద్యార్థులకు కూడా అదే విషయమై ఫిర్యాదు చేయడంతో వంట మనిషిని తీసేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యక్తిగత శుభ్రత ఆవశ్యకత, బహిరంగ మలవిసర్జన వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని టీచర్లను ఆదేశించారు. (తరువాయి 5లో...)

5







# నియోజకవర్గాల అభివృద్ధికి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు






ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. నియోజక వర్గ కేంద్రాలలో శాసనసభ్యులు ప్రజలకు అందుబాటు లో ఉండాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గం యూనిట్ కార్యాల యంలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారం రోజుల్లో తాను ప్రజలకు అందుబాటు లో ఉంటానని ఆయన చెప్పారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలు సమస్యలపై ఎప్పుడై నా తనను కలుసు కోవచ్చునని ఆయన తెలియజేశారు.



బాపట్ల జిల్లాలో పర్యాటక రంగం, ఆక్వారంగం, విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ డానికి చర్యలు తీసు కుంటామని ఆయన చెప్పారు. సందర్భంగా బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసనస భ్యులు నరేంద్ర వర్మ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, సిపిఓ ఎస్ రాజు, జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తహసిల్దార్ సలీమా, తెలుగుదేశం పార్టీ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.









# స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ఆయా ప్రదేశాలలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే 370 ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, వాటిలో 340 ప్రదేశాలను మద్యం తాగిన వ్యక్తులతో మరియు పలు శాఖల సిబ్బంది సహకారంతో శుభ్రపరచడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలు, బాడీ ఆఫెన్స్‌లు మరియు 112 కాల్స్ కూడా తగ్గాయని తెలిపారు. ఈ డ్రైవ్ ఇదే విధంగా కొనసాగుతుందని అన్నారు. ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని, అలా పాటించినప్పుడు రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్లు వాహనాలు నడపడం చట్టపరంగా నేరమని స్పష్టం చేశారు. మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రాపర్టీ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రతి పోలీస్ స్టేషన్‌కు ఒక టార్గెట్ కేటాయించామని, రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను మొబైల్ చెక్ డివైస్‌ల ద్వారా రోజూ సుమారు 400 మందిని చెక్ చేస్తున్నామని, గత 45 రోజులో 60 మందిని గుర్తించినట్లు తెలిపారు. నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు గంజాయి వంటి మాదకద్రవ్యాలు మరియు ఇతర అనుమానిత వస్తువుల రవాణా నిరోధక చర్యలు నిరంతరం చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, పొదిలి సీఐ ఎం రాజేష్ కుమార్, ఎస్బి ఇన్స్‌పెక్టర్ ఎం శ్రీనివాసరావు, పొదిలి ఎస్ఐ వేమన, కొనకనమెట్ల ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.










# వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు





**రూ.13 లక్షలతో మంచినీటి ట్యాంకు**

అనంతరం నందన మారెళ్ళ గ్రామంలోని బాలకోటేశ్వరపురంలో రూ.13 లక్షలతో ఓవర్ హెడ్ మంచినీటి ట్యాంకు నిర్మాణానికి కలెక్టర్, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జల జీవన్ మిషన్లో భాగంగా 20 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించే ఈ ట్యాంకును రెండేళ్లలో అందుబాటులోకి తెచ్చేలా అధికారులు ప్రణాళిక రూపొందించారు. తమ గ్రామానికి అంతర్గత సిమెంట్ రోడ్లు, ప్రాథమిక పాఠశాల కావాలని స్థానికులు కోరగా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే వెంట డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డీఈవో కిరణ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ డి ప్రకాశం, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.








# 3 కిలోల గంజాయి స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)**

ఒంగోలు నుంచి కావలి వరకు రైలు నెం 18189 యర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు పోలీసులు నిర్వహించగా సుమారు 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు, ఓ వ్యక్తిని పట్టుకుని జీఆర్పీ ఒంగోలు స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. నిందితుల ఎస్ గోవిందన్, శాంతి నగర్, మరియమ్మన్ కోయిలెకు చెందిన వారని పోలీసులు తెలిపారు.

# రైతుల ఫిర్యాదు అందిన వెంటనే సమస్య పరిష్కరించిన మంత్రి గొట్టిపాటి



హుటాహుటిన ఎక్స్కవేటర్‌ను మోహరించి ముక్తేశ్వరం మేజర్ కాలువను అభివృద్ధి చేసి, సాగునీరు వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు గంటల వ్యవధిలోనే యంత్రాన్ని తీసుకువచ్చి రాత్రిపూట కూడా ముక్తేశ్వరం మేజర్ కాలువ అభివృద్ధి పనులు టిడిపి నాయకుల పర్యవేక్షణలో వేగంగా కొనసాగుతున్నాయి. ఈ మేజర్ కాలువ కింద సూరేపల్లి, రామాంజనేయపురం, చెన్నుపల్లి వంటి గ్రామాల పంటలకు సుమారు మూడు వేల ఎకరాల సాగునీరు అందుతుంది. అయితే చిల్ల చెట్ల వలన ఏబీసీ నుంచి సాగునీరు ముందుకు కదలడం లేదని రైతులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఈ మేజర్ కాలువను ఒకసారి అభివృద్ధి చేసినప్పటికీ, వర్షాల కారణంగా మళ్లీ చెట్లు పెరిగి కాలువ మూసుకుపోయిందని రైతులు వివరించారు. తమ సమస్యను మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళిన వెంటనే చర్యలు ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు మండలంలోని అన్ని మేజర్ కాలువల్లో ఉన్న చిల్ల చెట్లను తొలగించి సాగునీరు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

# నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్









(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 13)

సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకొని మనందరం జిల్లా దేశం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల నుండి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఐక్యాతా ర్యాలీ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని మనందరం జిల్లా, దేశం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ముక్కల ముక్కలుగా ఉన్న మన దేశాన్ని ఒకటిగా చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మనందరికీ తెలుసునని, దేశాన్ని వివిధ విధాలుగా పరిపాలన లో ఉన్నటువంటి అన్నింటినీ తీసుకొని భారతదేశాన్ని చేయడం జరిగిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ "భారతదేశపు ఉక్కు మనిషిగా ప్రసిద్ధి చెందారు. ఆయన భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన వ్యక్తి మరియు భారత జాతీయ కాంగ్రెస్ యొక్క సీనియర్ నాయకుడు. ఆయన 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం యొక్క మొదటి హోం మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా పనిచేయడం జరిగిందని తెలిపారు. భారతదేశం ఇప్పటికే ప్రగతి పథంలో ఉన్నదని ఆ ప్రగతిని మనందరం ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేయాలన్నారు. అనంతరం అందరి చేత నాదేశం యొక్క ఐక్యాతా, సమగ్రత, భద్రత ను కాపాడడానికి నాకు నేనుగా అంకితమువుతానని జాతీయ ఐక్యాతా ప్రత్జ్ఞిను చేయించారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఉప సంచాలకులు కిరణ్మయి, డిఈఓ పురుషోత్తం, డిఎస్‌డిఓ శ్రీనివాస్‌రావు, మున్సిపల్ కమిషనర్ రఘునాధ్‌రెడ్డి, డిఎస్పీలు జిల్లా అధికారులు, బిజెపి నాయకులు ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలలు, కళాశాలల, ఇంజనీరింగ్ విద్యార్థులు, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

---

# ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో తనిఖీలు చేపట్టిన పోలీసులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 13)

ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా ఉన్న కోస్టల్ ప్రాంతంతో పాటు అనుమానాస్పద ప్రాంతాలలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ల సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం పొదిలి పట్టణంలో బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, టొబాకో బోర్డు, ఆర్టీసి బస్టాండ్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్లు, బస్సులు, పార్సిల్ కార్యాలయాలు, షాపులతో సహా ప్రతి ప్రదేశంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ కుమార్, ఎస్ఐ వి వేమన, బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పాటు ఏఆర్ సిబ్బంది, పొదిలి పోలీసులు తనిఖీలు నిర్వహించారు.



---

# 9వ వార్డ్ ఆంజనేయ నగర్ లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

## టిడిపి ఇన్చార్జ్ ను కలిసిన ఆంజనేయ నగర్ వాసులు







(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 13)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి 9,వ వార్డు ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో డ్రైనేజీ కాలువలు లేక అనేక సంవత్సరాలుగా కొద్దిపాటి వర్షం పడిన రోడ్డుపై మురికి నీరు స్తంభించడంతో రాత్రి సమయంలో దుర్వాసనతో దోమల వ్యాప్తితో అనేక రకాల విష జ్వరాలకు గురికావలసిన పరిస్థితి అక్కడ నెలకొంది. కాలనీవాసులు గత ప్రభుత్వంలో అనేక దపాలుగా నాయకులను అధికాలను కలిసి డ్రైనేజీ,సిసి రోడ్ల కాలువలు నిర్మాణం చేపట్టాలని విన్నవించిన వినతి పత్రాలు సమర్పించిన కూడా ఆంజనేయులు నగర్లో డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయకపోవడంతో గత ప్రభుత్వం పట్ల కాలనీలోని పలువురు ప్రజలు అసంతృప్తికి గురవుతున్నారు, గురువారం ఆంజనేయ నగర్ కొలిమి వీధికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తులసి వెంకట శివ నారాయణ, దర్శి సుబ్బరాజా, దర్శి వెంకటసుబ్బయ్య, మెంటా ప్రవీణ్ కుమార్, సముద్రాల సుబ్బారావు,కుందేళ్ళ సుబ్బారాయుడు తో పాటు పలువురు కాలనీ లోని ప్రజలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డిని కలిసి వార్డులో మురికి కాలవలు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని వారికి అందజేస్తూ వార్డులో సమస్యలను తెలియజేశారు, తక్షణమే స్పందించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆంజనేయ నగర్ 9,వ వార్డు కొలిమి విది సందులో త్వరలోనే డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్డును కూడా త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా తాము చర్యలు తీసుకుంటామని పలువురికి హామీ ఇవ్వడంతో టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మురికి నీటి కాలువలు ఏర్పాటు చేయాలి : ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో అనేక సంవత్సరాలుగా మురికి కాలువలు లేకపోవడంతో నీరంతా ఎక్కడికి అక్కడే స్తంభించి రాత్రి సమయంలో దోమల వ్యాప్తి తో ఇబ్బంది పడుతున్నాం, కొద్దిపాటి వర్షం పడిన రోడ్లపై నీరంతా స్తంభించడంతో రోడ్డుకు తగ్గుగా ఉన్న ఇండ్లలో నీరు ప్రవహిస్తున్నాయి, గృహ నిర్మాణాల బేస్ మట్టాల వద్ద నీరంతా స్తంభించడంతో ఇబ్బంది పడుతున్నాం,ఇప్పటికైనా నాయకులు స్పందించి కొలిమి వీధి సందులో డ్రైనేజీ కాలువలు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి.

– తులసి వెంకట శివ నారాయణ ఆంజనేయ నగర్ వాసి

ఆంజనేయ నగర్ లో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి : మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్ ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం మున్సిపాలిటీకి కట్టవలసిన ఇంటి పన్ను కులాయి పన్ను సకాలంలో చెల్లిస్తున్నాం గత పది సంవత్సరాలుగా వీధిలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు వేయాలని పలువురు అధికారులను, నాయకులను కలిసినప్పటివరకు వార్డులో అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందారు, కూటమి ప్రభుత్వంలో అయిన ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో డ్రైనేజీ కాలువలు సీసీ రోడ్లు ఏర్పాట్లు చేసి ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా నాయకులు చొరవ చూపాలి.

# ఆహారంలో నాణ్యత కచ్చితంగా పాటించాలి

## ఏపి రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు గంజిమాల దేవి





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 13)**

మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ఏపి రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యులు గంజిమాల దేవి గురువారం విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. తొలుత కమీషన్ సభ్యులు ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందించే రాగిజావ పరిశీలించారు. మధ్యాహ్నం విద్యార్థులకి అందించే వెజిటబుల్ పులావ్ తయారీ విధానం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకి అందించే ఆహారంలో నాణ్యత కచ్చితంగా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. మెనూ తప్పనిసరిగా పాటించాలన్నారు. కాలం చెల్లిన చిక్కీలు కానీ వంటలో వేసే వస్తువులు వాడకూడదన్నారు. కూరగాయలు కూడా తాజాగా ఉన్న వాటినే వాడాలన్నారు. రాగి జావ, వెజిటబుల్ పులావ్ రుచి చూచి బాగుందని ప్రసంచించారు. ఈ సందర్భంగా వంట మనుషులు ముగ్గురిని శాలువాతో సన్మానం చేసి అభినందించారు. అనంతరం ఎంపీపీ పాఠశాలను సందర్శించి రాగి జావ , మధ్యాహ్నం అందించే భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులనీ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకి అందించే కోడి గుడ్లు చిన్నగా ఉన్నాయి అని, ఇలాంటివి తిరిగి పంపించాలని సూచించారు. విద్యార్ధులకి అందించే ఒక చిక్కీ పాకెట్ కాలం చెల్లినదిగా గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంను సందర్శించి, పిల్లలకి ,గర్భిణీ స్త్రీలకి నాణ్యమైన ఆహారం అందించాలని చెప్పారు. భోజనం రుచి చూచి బాగుందన్నారు. విద్యార్థులకి అందించే కోడి గుడ్లు సైజు మరి చిన్నగా ఉన్నాయని ,కోడి గుడ్లు అందించే ఏజెన్సీ కి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి గుడ్లు మరోసారి పంపిణీ చేస్తే ఏజెన్సీ రద్దు చేస్తామన్నారు.పిల్లలకి అందించే ఆహారంలో రుచికరంగా నాణ్యతతో ఉండాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి సంబంధించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల ఫ్రీ డెలివరీలు ఎన్ని అయ్యాయని, ఒక వేళ రెఫర్ చెయ్యాలంటే ఎక్కడికి పంపిస్తారు అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. 63 రకాల టెస్ట్ లు చేయాలన్నారు. అవసరం అయిన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. కమీషన్ సభ్యులు వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి పద్మశ్రీ, సివిల్ సప్లైస్ డి ఎం వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# నేటి నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

## - అందరి సహకారం అవసరం - గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 13)**

మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక శాఖ గ్రంథాలయంలో నేటి నుండి అనగా నవంబర్14నుండి 20వ తేది వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథ పాలకుడు పి వి సుబ్బారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మండల స్థాయిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనము, వ్యాసరచన, మ్యూజికల్ చైర్స్, డస్టర్ ఆటలు, విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, స్కిప్పింగ్, క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయి అధికారుల సాహాయ, సహకారాలు అందించి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని, గ్రంథపాలకుడు పివిబ్బారెడ్డి కరపత్రాలను కూడా అందజేసి వారిని ఆహ్వానించారు.









# పాఠశాల నిర్వహణ, పిల్లల క్రమశిక్షణ పై దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 13)**

బాపట్ల, పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నిర్వహణ, పిల్లల క్రమశిక్షణ పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గురువారం పురపాలక సంఘం ఉన్నత పాఠశాల ఆవరణలో భవిత మరియు ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఆవరణలోని కొత్త మరియు పాత భవనములలోని తరగతి గదులను ఆయన పరిశీలించారు. నూతన భవనంలోని తరగతి గదుల వివరాలను, పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య మరియు విభాగాల వివరాల పై పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆయన ఆరా తీశారు. పాఠశాల ఆవరణ మొత్తము ఆయన కలియతిరిగారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాల పాత భవనంలో నిర్వహిస్తున్న తరగతుల విభాగాలను పూర్తిస్థాయిలో కొత్త భవనంలోనికి ఒక వారంలో మార్చుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. పాత భవనమును ఖాళీ చేసిన అనంతరం బాగున్నటువంటి తరగతి గదులలో మూడింటిని భవిత కేంద్రం కొరకు మరో మూడింటిని ఆటిజం కేంద్రం నిర్వహణ కొరకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. ఆటిజం కేంద్ర నిర్మాణం కొరకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులను పాఠశాలలో ఆటిజం కొరకు కేటాయించిన గదుల నవీకరణ మరియు అటిజం పిల్లలకు కావలసిన పరికరముల కొనుగోలుకు వెచ్చించాలని ఆయన అధికారులకు సూచించారు. పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలోని ప్రతి తరగతి గదిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. తరగతి గదుల నిర్వహణ,పిల్లల యొక్క ప్రవర్తన సరిగా లేదని వాటిపై దృష్టి సాధించి పిల్లల్లో క్రమశిక్షణ మెరుగుపరిచి వారి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఆంజనేయ అగ్రహారం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులను, విద్యార్థుల సంఖ్య మరియు అధ్యాపకుల సంఖ్య పై ఆయన కళాశాల ప్రిన్సిపల్ ను ఆరా తీశారు. కళాశాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కళాశాల ఆవరణలో గల డిప్యూటీ డిఇఓ కార్యాలయమును బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలోనికి మార్చుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాపట్ల మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ఆ గదిని కళాశాల నిర్వహణకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. బాపట్ల వెస్ట్ లోని కొత్త కంకటపాలెం సమీపంలో గల సర్వే నెంబర్ 1341/3ఎ లోని రెండు ఎకరాల ఖాళీ స్థలమును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఆ సర్వే నంబర్ లో అసైన్ చేసిన ఒక ఎకరం స్థలంలో లబ్ధిదారులకు పిఓటి అందజేయాలని జిల్లా కలెక్టర్ మండల సర్వేయర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి పురుషోత్తం, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి,బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగజ్యోతి, ఐ ఈ డి కోఆర్డినేటర్ జోత్స్న, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట

## ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, నవంబర్ 13)**

మండలంలోని సుంకిరెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో గురువారం నూతనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం నుంచే అర్చకులు ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు, పూజలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు వైఎస్సార్సీపీ పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు సురేష్‌కు గ్రామస్తులు, ఆలయ పెద్దలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, సర్పంచ్ లెక్కల కృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, ఐటీ వింగ్ అధ్యక్షుడు యర్రా రామకృష్ణ, నల్లపు అఖిల్, నూతలపాటి బాలమురళీ, నల్లపు మహేంద్ర, నల్లపు రాజశేఖర్, మాజీ సర్పంచ్ వరికూటి రామిరెడ్డి, జ్యేష్ఠ వేణు, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, ఇండ్లా శీనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంది

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ నాగిరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)**

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతుంది అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ నాగిరెడ్డి ఆరోపించారు. జిల్లా పార్టీ కార్యాలయం నందు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న తెరపై మండిపడ్డారు. పకృతి వైపరీత్యం వల్ల ప్రకాశం జిల్లా గత కొన్ని ఏళ్లుగా నష్టపోతూనే ఉందని అన్నారు. మెంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అయిందని ఆ వర్షపాతం దాటికి రైతాంగం అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని అందుకోలేదు అని ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతాంగం పూర్తిగా నష్టపోయిందని దర్శి ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. జిల్లాలో 30వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని, పార్టీలకు అతీతంగా నష్టపోయిన రైతాంగాన్ని అందుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రైతు విభాగం అధ్యక్షులు రామారావు, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, జిల్లా పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రైతు విభాగం ఉపాధ్యక్షులు మారెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, చుండూరి రవిబాబు, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## బద్వేల్ లో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గౌరమ్మ కు విశేష పూజలు

**బద్వేల్ పెద్ద చెరువులో గౌరమ్మ నిమజ్జనం చేపట్టిన ఆర్యవైశ్య మహిళలు**








**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, నవంబర్ 13)**

కార్తీక మాసం పురస్కరించుకొని గురువారం గౌరమ్మకు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,బద్వేలు పట్టణంలో గత పది సంవత్సరాలుగా వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకుని గౌరమ్మకు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నట్లు వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి సెక్రటరీ వసుంధర వాసవి వనిత క్లబ్ చార్టెడ్ అధ్యక్షురాలు పత్తి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకొని పలువురు మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు వివిధ రకాల ప్రత్యేక పూజలను వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవ నిర్వహించడం జరిగిందన్నారు, ఈ సంవత్సరం కార్తీకమాసం గౌరిదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా పసుపుతో తయారు చేసి గౌరీదేవిని కోలువుతీర్చి విశేష పూజలు నిర్వహించామన్నారు.ప్రతి రోజు గౌరిదేవికి దీపాలతో హారతులు పట్టారు.గౌరీదేవి అష్టోత్తరాలు పఠించి పాటలు భక్తిని చాటుకున్నారు.అనంతరం పలువురు మహిళల ఆధ్వర్యంలో గౌరమ్మకు పానకం,వడపప్పు పండ్లు నివేదన చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమా లతో, తాలమేళాలతో, బాణసంచ నడుమ గౌరమ్మను బద్వేల్ పరిధిలోని పెద్ద చెరువులో నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు పత్తి రమాదేవి, మాజీ సెక్రటరీ చింతకుంట సుభాషిని కనుమర్లపూటి శ్రీదేవి,మదల్లపల్లె లక్ష్మీ చాటకొండు లక్ష్మి,కొప్పురపు అనిత,దొంతం శెట్టి అనిలా దేవి,కుప్పం శర్వాణి, సముద్రాల పద్మావతి యాదాళ్ల అలేఖ్య, ముచ్చర్ల సరస్వతి, కందుకూరి దీప,యాదాల్ల నలిని, పెసల సుభాషిని, చిన్ని లక్ష్మి, కొప్పర్తి పరమేశ్వరితోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడిగా పోట్ల గోవిందు ప్రమాణస్వీకారంజ



**పుల్లలచెరువు టిడిపిలో కొత్త ఉత్సాహం**

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, నవంబర్ 13)**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు అధ్యక్షతన గురువారం యర్రగొండపాలెం టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి అధ్యక్షుడిగా పోట్ల గోవిందు ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి నేతలు పూలమాలతో కొత్త అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేయస్సు కోసం, కార్యకర్తల ఐక్యత కోసం పుల్లలచెరువు టిడిపి కొత్త ఊపిరితో ముందుకు సాగుతుందని వాతావరణం కనిపించింది.ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ పార్టీ బలపడలంటే గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త కృషి చేయాలి.నాయకత్వ బాధ్యత అంటే గౌరవం మాత్రమే కాదు, అది బాధ్యత కూడా. అందరినీ కలుపుకుని పోతూ ప్రజల సమస్యలపై పోరాడాలి. చంద్రబాబు నాయుడు చూపిన అభివృద్ధి మార్గంలో పుల్లలచెరువు టిడిపి మళ్లీ బలమైన స్థాయికి చేరుకోవాలి అని అన్నారు.తరువాత కొత్త మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో నన్ను నమ్మి ఇచ్చిన ఈ బాధ్యతను ఎరీక్షన్ బాబు మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తాను. గ్రామాల వారీగా విస్తృతంగా సభ్యత్వ కార్యక్రమాలు నిర్వహించి, కార్యకర్తలకు ఆత్మవిశ్వాసం నింపేలా పని చేస్తాను అని పోట్ల గోవిందు అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయానికి నా శ్రాయశక్తుల పని చేస్తాను అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ, "టిడిపి పునరుజ్జీవనానికి ఈ నియామకం నూతన శక్తి నింపుతుంది. పోట్ల గోవిందు యువ నాయకుడిగా అందరినీ కలుపుకుని పార్టీని బలపరుస్తారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, యువనేతలు, మహిళా నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ ప్రాంగణాన్ని నింపేశారు.సమావేశం చివరలో నాయకులు పార్టీ జెండాతో నినాదాలు చేస్తూ టిడిపి విజయాన్ని కాంక్షించారు.



## వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 13)**

నగరంలోని సుజాత నగర్, పీటీసీ ప్రాంతం, లంబాడి డొంక నందు మొంధా తుపాన్ వళ్ళ వరద ప్రభావిత ప్రాంతాలను ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు గురువారం స్వయంగా పరిశీలించారు. గత వారంలో మొంధా తుపాన్ వళ్ళ భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో, ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించి వరద, మురుగు నీరు నిల్వ లేకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ రాధికా , కమీషనర్ వెంకటేశ్వరావు , నాయకులు, అధికారులు పాల్గొన్నారు.









## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికలజ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, నవంబర్ 13)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లి కార్యాలయంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో పార్టీలో నూతన ఉత్తేజం పొందారని, యువత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుందని తెలిపారు. కనిగిరి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనల మేరకు నియోజకవర్గంలో ఎస్సీల సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, వాటికి విశేష స్పందన వస్తుందని అధినేత దృష్టికి తీసుకువెళ్లారు. దద్దాల నారాయణ యాదవ్ సారధ్యంలో 2029 ఎన్నికల్లో వైసీపీ జెండా కనిగిరి కొండపై ఎగరేసేందుకు వైసిపి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైసీపీ మళ్ళీ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పరిపాలన వస్తుందన్నారు. స్పందించిన అధినేత జగన్మోహన్ రెడ్డి తప్పనిసరిగా అధికారంలోకి వచ్చినాక ప్రతి సంక్షేమ పాలన తిరిగి ప్రతి పేదవాడికి అందేలాగా చూస్తామని నియోజకవర్గాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపినట్లు ఆయన తెలిపారు.

## ఇన్ఫోసిస్ కంపెనీకి ఏ1 గ్లోబల్ కళాశాల విద్యార్థిని ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇంచార్జి, నవంబర్ 13)**

అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన ఇన్ఫోసిస్ కంపెనీ లో స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న డి.పల్లవి అసిస్టెంట్ సిస్టం ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈమెరకు తనకు గురువారం ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. ఈ ఉద్యోగం సాధించిన విద్యార్థిని పల్లవి ను కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, డైరెక్టర్ మసూద్ అలీ బేగ్, ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీధర్, డిపార్ట్మెంట్ హెడ్ మహమ్మద్ రఫీ,డీన్ శివకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ కంపెనీలో ఉద్యోగం సాధించిన పల్లవి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కళాశాల ప్రాంగణంలో చక్కటి విద్యను అందించారని అందువల్లనే బహుళ జాతి కంపెనీ అయిన ఇన్ఫోసిస్ లో తనకు గొప్ప అవకాశం లభించిందని దీంతో చాలా ఆనందంగా ఉన్నానని నాకు అన్ని విధాలుగా సహకరించిన కళాశాల చైర్మన్, డైరెక్టర్,ప్రిన్సిపాల్ , ట్రైనింగ్ %ఇ% ప్లేస్మెంట్ సిబ్బందికి పల్లవి కృతజ్ఞతలు తెలిపారు .

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సతీమణి వసంతలక్ష్మి

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 13)**

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన పేద, బలహీన వర్గాల వారికి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక సహాయ, సహకారాలతో మంజూరైన చెక్కులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి చేతుల మీదుగా గురువారం గుడ్డపల్లి గ్రామానికి చెందిన తమ్మిశెట్టి పిచ్చయ్యకు రూ.25,350లు, గొల్లపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి ఆశీర్వాదానికి రూ.30,786లు, కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన కాకి శ్రీను కు రూ.66,692లు, తర్లుపాడు లోని నాయుడుపల్లి కాలనీ కి చెందిన మెండెం రామసుబ్బయ్య కు రూ.1,47,1 86లు, తర్లుపాడు గ్రామానికి చెందిన కొప్పుల కృష్ణవేణికి రూ.20 వేల చెక్కులను ఆమె స్వహస్థాలతో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలంటే ఎల్లవేళల మీ ఆశీర్వాదాలు నిండుగా ఉండాలన్నారు. తెలుగుదేశం హయాంలోని ఆంధ్రరాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆమె ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి గోపీనాథ్ చౌదరి, నంబుల లక్ష్మయ్య, రావి కపిల్ కుమార్ రెడ్డి, కోలగట్ల కాశీశ్వర రెడ్డి, కుందురు చిన్నకాశిరెడ్డి, పోలెబోయినవెంకటేశ్వర్లు, మేకలవెంకట్, గౌతకట్ల సుబ్బయ్య, పి జాన్సనియన్, ఈర్ల వెంకటయ్య, డి సుబ్బారెడ్డి, కొప్పుల కాశిరెడ్డి, వివెంకటరెడ్డి, ఎస్కే హోమ్, ఎస్కే ఖాసీం వలిల, ఎస్కే మహబూబ్ బాషా లు పాల్గొన్నారు.





